**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 06.06.2017.**

## <u>చనిపోయిన హోంగార్డు కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీ నగదు అందజేసిన నగర పోలీస్ కమీషనర్</u>

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు. నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు జనతా ఇన్సూరెన్స్ వారి ద్వారా ఇన్సూరెన్స్ చేయించుకున్నారు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారికి సుమారు రూ. 2,50,000/- వరకూ ఇవ్వడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ది. 10. 01. 2017న ఒన్‌ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ రోడ్డు యాక్సిడెంట్‌లో మరణించిన బి.బద్రునాయక్ (హెచ్.జి. 79) సతీమణి శ్రీమతి కళావతికి జనతా ఇన్సూరెన్స్ వారి తరుపున వచ్చిన ఇన్సూరెన్స్ నగదును ఈ రోజున అనగా ది. 06. 06. 2017న రూ. 2,50,000/-లకు వారికి చెక్కు రూపంలో నగదును పోలీస్ కమీషనర్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్. గారితో పాటు, హోంగార్డ్స్ డి.ఎస్.పి. శ్రీ సి. హెచ్. రామకృష్ణగారు, హోంగార్డ్స్ ఆర్.ఐ. శ్రీ రామకృష్ణ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

-- xx --